జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
గురువారం, జనవరి 1, 2026 పేజీలు: 8






# ఎవరు అడ్డొచ్చిన మఖ్తల్ ను అభివృద్ధి చేయడమే నా లక్ష్యం

**-అభివృద్ధికి అడ్డుపడడం కాదు కలిసి రండి**

**- రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి**



మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి): 1000 కోట్లతో మక్తల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తుంటే సామాజిక మాధ్యమాలలో అభివృద్ధికి అడ్డంకులు కలిగించేందుకు ఎన్ని విమర్శలు చేసినా ఎవరు అడ్డొచ్చినా ఇప్పటికే తెచ్చిన వెయ్యి కోట్లే కాకుండా ఇంకా 500 కోట్లు తీసుకువచ్చి తాను పుట్టిన మట్టిని ఎవరు ఊహించని రీతిలో అభివృద్ధి చేస్తానని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం ఉదయం నారాయణపేట జిల్లా మఖ్తల్ మున్సిపాలిటీ పరిధిలో 7వ వార్డులో 3 కోట్ల నగర్ అభివృద్ధి నిధులతో మఖ్తల్ - గుర్లపల్లి - వన్నాయికుంట రెండు లైన్ల సీసీ రోడ్డు మరియు సీసీ డ్రైనేజీ నిర్మాణానికి రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడల యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి కాలనీ నాయకులతో కలసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఎన్నికల్లో గెలుపు పార్టీలుగా విడిపోయిన చేతులు మఖ్తల్ అభివృద్ధిలో ఆటంకం కలిగించకుండా తనతో చేతులు కలిపేందుకు సంక్షేయం ఎందుకని మంత్రి వాకిటి శ్రీహరి ఆవేదన పడ్డారు. పట్టణ అధ్యక్షుడు రవికుమార్ ఆధ్వర్యంలో శ్రీరామ్ నగర్ కాలనీలో మూడు కోట్లతో అంతర్గత సిసి రోడ్, డ్రైనేజ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి ఆయన మాట్లాడుతూ మఖ్తల్ నియోజకవర్గ అభివృద్ధి లేదని స్థానికులకే ఆవేదన ఉంటుందని. స్థానికేతరులకు ఉండదని మఖ్తల్ నియోజకవర్గం సిద్దిపేటల అభివృద్ధి చేయడానికి నేను సిద్ధంగా ఉన్నానని అందుకు చేతులు కలిపేందుకు మక్తల్ అభివృద్ధిని కోరే అఖిలపక్ష నాయకులు చేతులు కలపకుండా విమర్శలతో కోర్టు కేసులతో సామాజిక మద్యంలో పోటు పోస్టులు పెట్టడం ఆవేదన కలిగిస్తుందని అయినా మఖ్తల్ ను సిద్దిపేట సిరిసిల్లా అభివృద్ధికి నిధులు తెచ్చేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ఆయన అన్నారు, ఇప్పటివరకు వెయ్యి కోట్లతో పలు అభివృద్ధి నిర్మాణ పనులు చేస్తున్నానని ముఖ్యంగా విద్య వైద్య పరంగా మౌలిక వసతులతో అభివృద్ధి చేయడమే తన లక్ష్యంగా పెట్టుకున్నానని ఆయన అన్నారు. మఖ్తల్ నియోజకవర్గానికి కనెక్ట్ అయ్యే ఉన్న మార్గాల రోడ్లను తారు రోడ్లుగా తీర్చిదిద్దడం మారుమూల గ్రామాల నుండి మండల కేంద్రానికి మండల కేంద్రం నుండి నియోజకవర్గానికి ప్రజలకు రాకపోకులకు రవాణా సౌకర్యం రోడ్డు మార్గం కలిపించడంతో అభివృద్ధి సాధ్యపడుతుందని. ప్రతి గ్రామంలో అన్ని వసతులతో పాఠశాలలను అన్ని వర్గాల విద్యార్థులకు కార్పొరేటర్ స్థాయిలో విద్యను అందించేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూల్ . ఆధునిక వైద్యం కల్పించేందుకు 150 పడకల ఆసుపత్రి తగవులు తీర్చే కోర్టు,నియోజకవర్గంలో ఎక్కడ కూడా తాగునీటి సమస్య లేకుండా యుద్ధ ప్రాతిపదికన నిర్లక్ష్యానికి గురైన సాయిబాబా త్రాగునీటి పథకాన్ని మళ్లీ అందుబాటులోకి తెచ్చి వేసవికాలంలో సైతం తాగునీటికి నియోజకవర్గం ప్రజలు ఇబ్బంది పడకుండా నిధులు మంజూరు చేశానని. మున్సపాలిటీలో ప్రతి గల్లీలో సిసి రోడ్లు. డ్రైనేజిలు. వీది లైట్లు. ఏర్పాటు చేయాలన్నదే తన ఉద్దేశం అన్నారు. రాష్ట్రంలో ట్యాంక్ బండ్ల సుందరీకరణ కోసం కేటాయించిన నిధులను వాడుకోకుండా నిర్లక్ష్యం చేసింది ఒక మఖ్తల్ నియోజకవర్గమే అని. ఈ నిర్లక్ష్యాన్ని మన నియోజకవర్గానికి ప్రాతినిధ్య వహించిన నాయకులు చేసిన విషయాలను సామాజిక మాధ్యంలో ఎందుకు చర్చనియంగా తీసుకురారని ఆయన ప్రశ్నించారు. జాతీయ రహదారి మఖ్తల్ నియోజకవర్గం గుండా వెళుతుందని ఈ జాతీయ రహదారి మార్గాన వెళ్లే దూర ప్రయాణికులకు విశ్రాంతి కల్పించేందుకు ట్యాంక్ బండ్ పై సుందరీ కరణ విశ్రాంతి భవనాలు అల్పాహార హెటళ్ళను దాదాపు పది కోట్లతో నిర్మిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ట సూరేష్,కోళ్ల వెంకటేష్,శంషుద్దీన్,గణేష్,నరేందర్. అధికారులు మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్,ఇంజనీర్ నాగ శివ, పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# డిండి ఎత్తిపోతల పథకం భూసేకరణ, పునరావాస పనులను వేగవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



**నాగర్ కర్నూల్ : డిసెంబర్ 31ప్రజా జ్యోతి**
డిండి ఎత్తిపోతల పథకం కింద చేపట్టిన ప్యాకేజీ1, ప్యాకేజీ 2 రిజర్వాయర్లకు సంబంధించిన భూ సేకరణతో పాటు పునరావాస (%=ఢ=%) కేంద్రాల ఏర్పాటుకు సంబంధించిన పెండింగ్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో రెవెన్యూ,భూసేకరణ, ఇరిగేషన్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా డిండి ఎత్తిపోతల పథకం పరిధిలో ప్యాకేజీ%--%1,ప్యాకేజీ%--%2 లకుచెందిన వెల్దండ,చారకొండ మండలాల పరిధిలోఉన్న గ్రామాల్లో రిజర్వాయర్ల భూసేకరణ, పరిహారం చెల్లింపు,అవార్డు ప్రక్రియ పునరావాసకేంద్రాల ఏర్పాటు పనుల ప్రగతిని సమీక్షించారు. ప్యాకేజీ 1 లో వంగూరు మండల పరిధిలో ఉన్న సర్వారెడ్డిపల్లి,గాజర,ఉప్పల్ పహాడ్,చింతలపల్లి, ఉల్పర మిట్టే సద్దగుడు,ఉమ్మాపూర్ గ్రామాల్లో భూ సేకరణకు సంబంధించి 995.39 ఎకరాల భూ సేకరణ చేయడం జరిగిందని,నీటిపారుదల శాఖ అధికారులు ప్రాజెక్టు పనుల నిర్వహణకు ఏలాంటి అడ్డంకులు లేకుండా వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ప్యాకేజీ 2 లో చారకొండ వెల్దండ మండలాల పరిధిలో ఉన్న సేరియాప్పరెడ్డిపల్లి,కమలర్ పూర్,గోకారం, ఎర్రవల్లి గ్రామాల్లో 2144.16 ఎకరాల భూ సేకరణ పనులను ఇదివరకే పూర్తి చేయడం జరిగిందని, మిగిలి ఉన్న 51 ఎకరాల భూమిని వెంటనే పూర్తి చేయాలన్నారు. ముంపుకు గురవుతున్న గ్రామాల పునరావాసచర్యలు చేపట్టాలని,డిండి ఎత్తిపోతల పథకం రాష్ట్ర ప్రభుత్వ చేపట్టిన ప్రతిష్టాత్మక సాగునీటి పథకమని,భూసేకరణ,పునరావాస పనుల్లో జరుగుతున్న జాప్యంతో ప్రాజెక్ట్ పనులు ఆలస్యమయ్యే అవకాశముందని,భూసేకరణకు సంబంధించి మిగిలి ఉన్న పరిహార చెల్లింపులు, సమ్మతి అవార్డులు,ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని,ఈ ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని,పునరావాస కేంద్రాల విషయంలో నిర్వాసిత కుటుంబాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా కల్పించాలని త్రాగు నీటి సరఫరా,రహదారులు,విద్యుత్ సౌకర్యం, డ్రైనేజీ వ్యవస్థ,కమ్యూనిటీ హాల్స్ వంటి మౌలిక వసతులు పూర్తి చేసిన తర్వాతే నిర్వాసితులను తరలించాలని అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిపై పర్యవేక్షణ చేపట్టి,కాలానుగుణ నివేదికలు సమర్పించాలని నిర్లక్ష్యం,అనవసర జాప్యం జరిగితే బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. డిండి ఎత్తిపోతల పథకం కింద ప్రభావితమైన కుటుంబానికి న్యాయమైన పరిహారం,సముచిత పునరావాసం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం ముంపుకు గురవుతున్న ఎర్రవల్లి గ్రామ పునరావాసానికి కల్వకుర్తి మండల పరిధిలోని పంజుగుల గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూమిని అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సమీక్షలో కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అరుణ రెడ్డి,వెల్దండ తాహసిల్దార్ కార్తీక్ కుమార్,చారకొండ తాహసిల్దార్ ఉమా,రెవిన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో స్పెషల్ డ్రైవ్‌లు

**-జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్**



నాగర్ కర్నూల్: డిసెంబర్ 31ప్రజా జ్యోతి
నూతన సంవత్సర వేడుకల సందరరేగా ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ సంగ్రామ్అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని,ర్యాష్ డ్రైవింగ్,బైక్ రేసింగ్,వీలింగ్ స్టంట్లను నిషేధంచేసామని,వాహనాలు నడుపుతూ రోడ్లపై కేకలు,అరుపులు,ఈలలు వేయరాదని,వాహనాల సైలెన్సర్లు తొలగించిన అధిక శబ్ద వాహనాలకు అనుమతి లేదని,డీజేలు,సౌండ్ బాక్సులకు పూర్తి నిషేధం విధించామని,శబ్ద కాలుష్యం సృష్టించే వారిపై కేసులు నమోదు చేస్తామని,టపాకాయలు కాల్చి ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించరాదనిరోడ్లపై కేకులు కట్ చేసి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించవద్దు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగాపాటించాలన్నారు. నిబంధనలనుఅతిక్రమిస్తే కేసులు నమోదు చేసి డ్రైవింగ్ లైసెన్స్‌రద్దు చేసే అవకాశముందని,భారీ జరిమానాలు, జైలు శిక్ష తప్పదని చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.

# పెద్ద దగడ గ్రామంలో పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

## -మండల రెవెన్యూ అధికారి గిర్ధావరి రాములు
## -కొప్పునూర్ ఎస్సీ బాలుర ఇంచార్జి వసతిగృహ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి,



**చిన్నంబావి,డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి)**

పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా గ్రామస్తులకు అవగాహన కల్పిస్తూ సమావేశం ఏర్పాటు చేశారు వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని తెలంగాణ రాష్ట్ర గౌరవ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు స్వగ్రామమైన పెద్ద దగడ గ్రామంలో బుధవారం గ్రామ పంచాయతీ ఆవరణలో రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఎస్సీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మండల రెవెన్యూ అధికారి గిర్ధావరి రాములు మాట్లాడుతూ,సమాజంలోని ప్రతి ఒక్కరూ పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. గ్రామాల్లో ఎవరైనా అంటరానితనం పాటించినా, హెూటళ్లలో రెండు గ్లాసుల విధానం అమలు చేసినా, కులం పేరుతో దూషించినా, దేవాలయ ప్రవేశాన్ని నిరాకరించినా బాధితులు నిర్భయంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. అటువంటి ఘటనలపై పోలీసుల సహకారంతో చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పౌరుల హక్కులకు భంగం కలిగించడం చట్టరీత్యా నేరమని, ప్రతి ఒక్కరూ ఇతరుల హక్కులను గౌరవిస్తూ జీవించాలని పిలుపునిచ్చారు.అనంతరం కొప్పునూరు ఎస్సీ బాలుర వసతిగృహ ఇన్‌చార్జి సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి.మాట్లాడుతూ,పౌరహక్కుల దినోత్సవం ప్రారంభమైనప్పటి నుంచి ప్రతినెలా వివిధ గ్రామాల్లో ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నానని తెలిపారు. ఇప్పటివరకు ఏ గ్రామంలోనూ అంటరానితనం పాటిస్తున్నారనే ఫిర్యాదు రాకపోవడానికి ప్రజల్లో వచ్చిన చైతన్యం, విద్య ప్రధాన కారణాలని పేర్కొన్నారు. గతంలో ఉన్న దుర్భర పరిస్థితుల నుంచి నేటి సమానత్వ పరిస్థితులకు చేరుకోవడంలో డా. బీఆర్ అంబేద్కర్ పాత్ర అమూల్యమని, రాజ్యాంగం వల్లే నేడు ప్రతి పౌరుడికి హక్కులు లభిస్తున్నాయని అన్నారు.ఎన్నికల అనంతరం గ్రామాల్లో కొత్త పాలకులు బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో, కుల, మత, రాజకీయ భేదాలు పక్కనపెట్టి అందరూ ఐక్యంగా గ్రామ సమస్యలను చర్చించి పరిష్కరించుకుంటూ అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ షెడ్యూల్డ్ కులాల పెద్దలు, యువత తమ అనుభవాలు,అభిప్రాయాలను వ్యక్తపరిచారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి గిర్ధావరి రాములు, కొప్పునూరు ఎస్సీ బాలుర వసతిగృహ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి, పంచాయతీ సిబ్బంది, గ్రామ షెడ్యూల్డ్ కులాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను అరికట్టాలి

### జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ప్యారా లీగల్ వాలంటరీ సావిత్రమ్మ



**నర్వ డిసెంబర్ 31 ప్రజా జ్యోతి**

బాల్యవివాహాలను జరగకుండా అరికట్టాలని జిల్లా న్యాయ సేవా సంస్థ ప్యారా లీగల్ వాలంటరీ సావిత్రమ్మ అన్నారు, బుధవారం నారాయణపేట జిల్లా నర్వ మండలం పాతర్చేడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయ విజ్ఞాన సదస్సు బాల్యవివాళ ఇన్వర్ట్మెంటు లీగల్ లిట్రేసి పై వారికి అవగాహన కార్యక్రమం జరిగింది, ఈ అవగాహన కార్యక్రమంలో గ్రామాల్లో విద్యావంతులు, మహిళా సంఘాల సభ్యులు బాల్యవిహాలను జరగకుండా చూడాలని తెలిసినట్లయితే తక్షణమే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి వాటిని అరికట్టాలని తెలిపారు, బాల్య వివాహాలపై ఎన్నో అనర్థాలు జరుగుతాయన్నారు, 1998 యాక్టివ్ ప్రకారంగా బాల్య వివాహాలను జరిపితే చట్టరీతమైన చర్యలు తీసుకోక తప్పదని వారిని హెచ్చరించారు, వివాలు చేయవలసిన అవసరం వస్తే బాలికలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాత బాలురకు 21 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహాలు చేసుకోవాలని తెలిపారు, బాలికలకు మధ్యలోనే చదువు నాపైయకుండా తల్లిదండ్రులు వారికి సహకరించి మంచి విద్యను అందించి వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని తెలిపారు, బాల బాలికలకు చదువుతూనే బాలికలకు మంచి అవకాశాలు ఉన్నాయని తప్పనిసరిగా చదివించాలన్నారు, ప్రభుత్వపరంగా బాలికలకు విద్యాపరంగా ఉన్నత చదువులు చదివేందుకు ప్రభుత్వం ఉచిత విద్యాలయాలను ఏర్పాటు చేసిన విషయము అందరికీ తెలిసిందే అన్నారు , ఈ సమావేశంలో బి ఎల్ వి సి లక్ష్మి వెంకట పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# బాల్ నారాయణ సేవలు ప్రశంసనీయమైనవి

### జిల్లా ఇంటర్ విద్య నోడల్ అధికారి.జి.వెంకటరమణ

**కొల్లాపూర్ డిసెంబర్ 31 ప్రజా జ్యోతి**

కోడేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత మూడు సంవత్సరములుగా పనిచేసి నేడు పదవి విరమణ పొందిన కాళ్ళ బాల్ నారాయణ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమాన్ని ఈరోజు కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ బగవేణి నర్సింహ్ములు అధ్యక్షతన సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఇంటర్ విద్య నోడల్ అధికారి జి. వెంకటరమణ బాల్ నారాయణ సేవలు ప్రశంసనీయమైనవని కొనియాడారు.

కళాశాలలో విద్యార్థుల చేత సిబ్బంది చేత ఆప్యాయంగా తాతా అని పిలుచుకుని వారి సేవలను వినియోగించుకున్నారని ఆ క్రమంలో బాల్ నారాయణ అత్యంత క్రమశిక్షణతో సమయపాలనతో కళాశాలలో పనిచేశారని నోడల్ అధికారి జి వెంకటరమణ అన్నారు వీఆర్ఏ స్థాయి నుండి ఆఫీస్ సబార్డినేట్ గా నియమించబడిన రోజు నుండి బాల్ నారాయణ కోడేరులో పనిచేశారు.

ఈరోజు వారి పదవీ విరమణ సందర్భంగా బాల్ నారాయణ మరియు వారి సతీమణిని పూలమాలలు దృశ్యాలువతో సన్మానించి ఉంగరములు మార్పించి షష్టిపూర్తి గావించిన విధంగా అధ్యాపకులు విద్యార్థులు వారి కేరింతల మధ్య వీడ్కోలు పలికారు

ఈ సందర్భంగా అధ్యాపకులు వారి సేవలను కొనియాడారు సన్మాన గ్రహీత బాల్ నారాయణ విద్యార్థులతో అధ్యాపకులతో కళాశాలతో ఉన్న అనుబంధాన్ని నెమరు వేసుకొని విద్యార్థులను ఆశీర్వదించారు. కళాశాలలో విద్యార్థులను మనవరాళ్ళుగా మనవలుగా చూసుకొని సంతోషంతో పనిచేశానని విద్యార్థులు మంచిగా చదువుకొని అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించి దీవించారు.కార్యక్రమంలో అధ్యాపకులు పద్మావతమ్మ, శ్రీధర్, వెంకటదాస్, ప్రవీణ్ కుమార్ ,రమేష్ నాయక్ , వెంకన్న, రవి నాయక్, రఫిఖ్ పాష, బొజ్జ్యానాయక్ , నాగుల్ మీరా, రాములు కళాశాల బోధనేతర సిబ్బంది వంశీకృష్ణ విద్యార్థులు, బాల్ నారాయణ కుటుంబ సభ్యులు ఉన్నారు.



# ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

## -జిల్లా ఎస్పీ డాక్టర్.సంగ్రామ్ సింగ్



**నాగర్ కర్నూల్ :డిసెంబర్ 31 ప్రజా జ్యోతి**

ప్రభుత్వరంగ సంస్థల్లో విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని జిల్లాఎస్పీ డాక్టర్.సంగ్రామ్ సింగ్ జి పాటిల్ అన్నారు.

బుధవారం తన కార్యాలయంలో నాగర్ కర్నూల్పోలీస్ స్టేషన్లో ఏ ఎస్ఐ గా విధులు నిర్వహించిపదవీ విరమణ పొందిన ఏ ఎస్సై సయ్యద్ అలీ దంపతులను పూల మాల,శాశలువాతో ఘనంగాసన్మానించారు.ఈ సందర్భంగా ఎస్పీ సగ్రామ్ సింగ్మాట్లాడుతూ సుధీర్ఘకాలం పాటు పోలీస్ శాఖలో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందడంబాధాకరమైనప్పటికి వయోభారం రీత్యా ప్రతివ్యక్తికీ పదవీ విరమణ తప్పనిసరని అన్నారు.

పోలీస్ శాఖకు అందించిన సేవలను ఆయనకొనియాడారు.పదవీ విరమణ అనంతరం శేషజీవితం ఆయురారోగ్యాలతో సంతోషంగా కుటుంబ సభ్యులతో గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పివెంకటేశ్వర్లు,డి ఎస్పి శ్రీనివాస్,సిఐ కనకయ్య,పోలీస్ సిబ్బందిపాల్గొన్నారు.

# పేట మున్సిపాలిటీ ఎన్నికల్లో ఏఐఎంఐఎం పోటీ

### జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ ఖాదిర్




**నారాయణపేట నియోజకవర్గ ప్రతినిధి డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి)**

నారాయణపేటలో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఏఐఎంఐఎం పార్టీ నుండి ప్రతి వార్డులో ఒంటరిగా పోటీ చేయనున్నట్లు ఆ పార్టీ నారాయణపేట జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ ఖాదీర్ ముండాస్గర్ ఒక ప్రకటనలో తెలిపారు.అసదుద్దీన్ ఒవైసీ సాహెబ్,జాబెర్ బిన్ సయీద్ అల్ జబీరి సాహెబ్ ఆధ్వర్యంలోఆల్ ఇండియా మజ్లిస్-ఎ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ నారాయణపేట జిల్లా కమిటీ నుండి ప్రకటన విడుదల చేసినట్లు ఆయన తెలిపారు.రాబోయే నారాయణపేట మున్సిపల్ కౌన్సిల్ ఎన్నికల్లోఆల్ ఇండియా మజ్లిస్-ఎ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ పార్టీనారాయణపేట మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో స్వతంత్రంగా పోటీ చేయాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.ఈ ఎన్నికల్లో ఏఐఎంఐఎంకు ఏ ఇతర రాజకీయ పార్టీలతో ఎలాంటి పొత్తు లేకుండా ఎన్నికల బరిలో దిగుతున్నట్లు ఆయన తెలిపారు.

పార్టీ తన స్వంత బలం, ప్రజల మద్దతు, సేవా కార్యక్రమాల ఆధారంగా ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

# ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుంది

### అన్ని చాలామంది అంటూ ఉంటారు
### కానీ చాలా సార్లు అన్యాయమే గెలవటం
### మనం కల్లారా చూస్తూ ఉంటాము



**కొల్లాపూర్ డిసెంబర్ 31 ప్రజా జ్యోతి**

అందుకే కోర్టులో న్యాయ దేవతకు కళ్ళకు గంతలు కట్టి జడ్జిలు లాయర్లు అందరూ కలిసి కోర్టును నడిపిస్తూ వారు న్యాయదేవతకు కళ్ళకు కట్టిన గంతలు విడవ లేనప్పుడు లాయర్లు,జడ్జిలు మనకేం న్యాయం చేయగలుగుతారనీ సొసైటీలో ప్రజల ఆలోచనలు.ఎందుకంటే చేయని తప్పులకు కోర్టు చుట్టుముట్టు తిరిగి తిరిగి మనిషికి సగం జీవితము గడిచిపోతుంది ఇలా సొసైటీలో ప్రజలు ఎందరో కోర్టు చుట్టూ తిరుగుతూ ఇప్పటికీ ఉన్నారు ఈ దేశంలో అవి నిర్ధారణ అయ్యేలోపే సగం జీవితాలు సర్వ నాశనం అయిపోతాయి జీవితం నాశనం అయిపోయిన తర్వాత కోర్టులో ఉన్న కేసులు మనకు అనుకూలంగా తీర్పు న్యాయం వచ్చిన వాటి వల్ల మనకు ప్రయోజనాలు ఏంటి

ఎలాగో మన జీవితాలు నాశనం అయిపోయి ఉంటాయి కాబట్టి
ఇది సమాజంలో ప్రజల మనసులో ఉన్న ఆలోచనలు.

# సోమశిలలో నూతన సంవత్సర వేడుకలపై యువత ఆసక్తి

**నాగర్ కర్నూల్: డిసెంబర్ 31ప్రజా జ్యోతి**

నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలంలోని క ృషా?నది ఒడ్డున ఉన్న సోమశిల నూతనసంవత్సరం వేడుకలకు సిద్ధమైంది.నూతన సంవత్సర వేడుకలకోసం భారీగా యువత తరలివచ్చే అవకాశం ఉండగా అదే స్థాయిలో మద్యం నిల్వలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.తెలంగాణ పర్యాటక శాఖ కాటేజీలను లీజుకు తీసుకున్న మ ృగవాని సంస్థ వేడుకలకు భారీ ఏర్పాట్లు చేసింది.31వ, తేదీ రాత్రికి ప్రత్యేక న్యూఇయర్ వేడుకలకు ప్రణాళిక సిద్ధం చేసింది.మ ృగవాని రిసార్ట్స్‌లో అడ్వాన్స్ బుకింగ్ ఏర్పాటు చేసి కాటేజీల ధరలు రూ.33,999 మరియు రూ.23,999గా నిర?యించగా అదనపువ్యక్తులకు రూ.7,999 అదనపు ఛార్జ్ నిర?యించింది.అధిక ధర చెల్లించి బస చేసేవారు మితిమీరిన మద్యం సేవించే అవకాశం ఉన్నందున నల్లమల ప్రాంతం,క ృషా? నది పరివాహక ప్రాంతాలలో గతంలోగంజాయి కేసులు నమోదైన ద ృష్ట్యా ఎక్సైజ్ శాఖగతంలో గంజాయిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించింది.యువత మత్తుపదార్థాలకు బానిసలవుతున్నారని ప్రజాసంఘాల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కొత్తసంవత్సరం వేడుకల్లో గంజాయి,మద్యంతో



పాటుఅసాంఘిక కార్యకలాపాలుజరిగే అవకాశమందనిఆధ్యాత్మిక శోభ,దెబ్బతినకుండా ప్రత్యేక చర్యలుచేపట్టాలని రాష్ట్ర పర్యాటక,ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి క ృషా?రావుకు కొల్లాపూర్ ప్రజల విజ్ఞప్తిచేస్తున్నారు.

# గోదాం ఇంచార్జ్ దోపిడీకి అడ్డు అదుపు లేదా..?

- గోదాంలో పురుగుల బియ్యాన్ని సంచుల్లో నింపుతున్న వైనం
- గోదాం నుంచి రాత్రి వేళల్లో అక్రమ బియ్యం రవాణా..?
- ప్రజల నుంచి అనేక ఆరోపణలు ఉన్నాయి
- సివిల్ సప్లై అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?

గోదాం ఇన్చార్జ్ ఆడిందే ఆట పాడిందే పాట..!





**నాగర్ కర్నూల్ డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించి, పేద ప్రజలకు పౌష్టికాహారం అందించాలన్న సంకల్పంతో దారిద్ర రేఖకు దిగువున జీవిస్తున్న పేద ప్రజలకు పిడిఎస్ బియ్యం క్వాలిటీతో పంపిణీ చేస్తుండగా.. అచ్చంపేట పట్టణ కేంద్రంలోని గోదాం స్టాక్ పాయింట్ అధికారి అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. గతంలో కూడా ఉన్నత అధికారులు ముప్పేట దాడులు నిర్వహించగా బియ్యం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో గోదాం ఇన్చార్జ్ పై కేసు నమోదు చేయడం జరిగింది. ప్రతినెలా వచ్చే బియ్యంలో కూడా గోదాం ఇన్చార్జి మోతిలాల్ తమ కనుసైగల్లో పక్కదారి పట్టిస్తున్నట్టు సర్వత్ర ప్రజల నుంచి విమర్శలు అధికంగానే ఉన్నాయి. బుధవారం గోదాంలో పురుగులు పట్టిన బియ్యాన్ని శుభ్రం చేసి మళ్లీ సంచుల్లో నింపడంపై అచ్చంపేట కేంద్రంలో వెలుగు చూసిన ఘటన కలకలం రేపింది. అదేవిధంగా అచ్చంపేట పట్టణంలోని పలు రేషన్ షాప్ లలో ముక్కిన పురుగులు ఉన్న బియ్యాన్ని సప్లై చేస్తూ, డీలర్లు సొమ్ము చేసుకుంటున్న పట్టించుకున్న పాపాన పోలేదని సివిల్ సప్లై అధికారులపై ఆరోపణలు ఉన్నాయి. ఎనోర్స్మెంట్ డీటీగా విధులు నిర్వహిస్తున్న అధికారి చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని తద్వారా పేదల బియ్యం పక్కదారి పడుతుందని విశ్వసనీయమైన సమాచారం. అదేవిధంగా రాత్రి వేళల్లో గోదాం నుంచి బియ్యం అక్రమ రవాణా జరుగుతుందని విమర్శలు లేకపోలేదు, ఇంత తతంగం జరుగుతున్న పౌరాసరఫరాల అధికారులు చూసి చూడనట్టు మమమ్యాలకు ఆశపడి వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. అదేవిధంగా పట్టణంలోని పలు కంట్రోల్ షాపు డీలర్లు బాధితులకు ఇవ్వాల్సిన బియ్యాన్ని, బయోమెట్రిక్ మిషన్లో తంబు వేసుకొని అక్కడే కనుగోలు చేసుకుని కిలోకి 15 రూపాయలు చొప్పున కొనుగోలు చేసి, అక్రమానికి పాల్పడుతున్నారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇంత జరుగుతున్న బియ్యం మాఫియాని అరికట్టడంలో పూర్తిగా జిల్లా స్థాయి అధికారులు విఫలమయ్యారని చెప్పవచ్చు. కాగా పౌరసరఫరాల శాఖ డిఎస్ఓ గాని టాస్క్ ఫోర్స్ సిబ్బంది లేక విజిలెన్స్ అధికారులు ముప్పేట దాడులు నిర్వహిస్తే తప్ప బియ్యం మాఫియా ఆగడాలను అరికట్టవచ్చు అని ప్రజలు కోరుతున్నారు.

**37 క్వింటాళ్ల బియ్యాన్ని ఏడో నెంబర్ డీలర్ షాప్ నుంచి తీసుకొని రావడం జరిగింది**

సివిల్ సప్లై గోదాం ఇంచార్జ్ మోతిలాల్ కు ప్రజా జ్యోతి దినపత్రిక విలేఖరి వివరణ కోరగా పట్టణంలోని ఏడో షాపులో 38 క్వింటాళ్ల బియ్యం పురుగులు ముక్క పట్టిన బియ్యాన్ని గోదాంకి తీసుకొని వచ్చి ఆరాబెట్టుతున్నామని ఆయన వివరణలో పేర్కొన్నారు. తెచ్చిన బియ్యాన్ని సంచుల్లో నింపడం ఏంటని ప్రశ్నించిన ప్రజలకు సమాధానం ఇవ్వకుండా దాటవేత ధోరణి అవలంబించారు

# ఖాజీపూర్ గ్రామంలో గొర్రెలు,మేకలకు ఉచిత నట్టల మందుల పంపిణీ

**మద్దూర్ మండల ప్రతినిది ప్రజాజ్యోతి డిసెంబర్31:**

నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని ఖాజీపూర్ గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు,మేకలకు ఉచిత నట్టల మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.గ్రామంలోని పశుపాలకులు అధిక సంఖ్యలో పాల్గొని తమ పశువులకు నట్టల మందులు వేయించుకున్నారు.ఈ సందరరేగా అధికారులు మాట్లాడుతూ,నట్టల వల్ల పశువుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని,బరువు తగ్గడం,పాల ఉత్పత్తి తగ్గడం వంటి సమస్యలు తలెత్తుతాయని తెలిపారు.అందుకే ప్రభుత్వం ఉచితంగా నట్టల మందులు పంపిణీ చేస్తోందని పేర్కొన్నారు.గ్రామ సర్పంచ్ యం.సాయప్ప,ఉపసర్పంచ్,గ్రామ పెద్దలు కార్యక్రమంలో పాల్గొని పశు పాలకులకు అవగాహన కల్పించారు.ఈ అవకాశాన్ని ప్రతి పశుపాలకుడు వినియోగించుకుని తమ గొర్రెలు,మేకల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర అశోక్ గౌడ్,రామచంద్రయ్య,పంచాయతీ కార్యదర్శి షాజిల్ మరియు రఘు,లాలప్ప,క ృష?,ఖాజా,శ్రీనివాస్, చంద్రప్ప,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# అలంపూర్,గద్వాల నియోజకవర్గ ప్రజలకు నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు


**-ప్రజా జ్యోతి రిపోర్టర్ గోపాల్**



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 31:**

అలంపూర్ నియోజకవర్గం గద్వాల నియోజకవర్గం గ్రామాల ప్రజల కు,నాయకులకు, అధికారులకు,పోలీస్ డిపార్ట్మెంట్ వారికి ప్రతి ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా రిపోర్టర్లకు,ప్రజాసంఘ నాయకులకు ప్రతి డిపార్ట్మెంట్ వారికి 2026వ సంవత్సరంలో ప్రతి ఒక్కరు ఆయు ఆరోగ్యాలతో ఆనందంతో సంతోషముతో ఉండాలని మనసూర్తిగా కోరుకుంటూ ఇవే నా హ ృదయపూర్వకంగా నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన అలంపూర్ కాన్సెన్స్ ప్రజాజ్యోతి రిపోర్టర్ గోపాల్.

## కొత్త సంవత్సరంలో గ్రామ ప్రజలంతా క్షేమంగా ఉండాలని కోరిన సర్పంచ్ వెంకటేష్



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 31:**

అలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండలం జక్కిరెడ్డిపల్లి గ్రామ ప్రజలంతా 2026వ కొత్త సంవత్సరంలో మా గ్రామ ప్రజలందరూ ఆరోగ్యంగా ఆనందం, సుఖసంతోషాలతో సంతోషంగా ఉండాలని నా హ ృదయపూర్వక కోరిక మీ గ్రామ సర్పంచ్ ఉప్పరి వెంకటేష్.

## వెంకటాపురం గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన గ్రామ సర్పంచ్ కె. శకుంతల చిన్న భీమన్న



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 31:**

జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం ఐజా మండలం వెంకటాపురం గ్రామ ప్రజలకు 2026వ సంవత్సరం శుభాకాంక్షలుమన గ్రామ అభివ ృద్ధికి ఈ 2026వ సంవత్సరంలో మన గ్రామానికి మరింత అభివ ృద్ధి తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను.ప్రతి కుటుంబానికి సుఖసంతోషాలు కలగాలని,యువతకు మంచి భవిష్యత్, రైతులకు మంచి పంటలు పండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను.మన గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు మీ అందరి సహకారం కొనసాగాలని కోరుకుంటూమీ గ్రామ సర్పంచ్ కే. శకుంతల చిన్న భీమన్న.

## 2026వ సంవత్సరంలో మా గ్రామ ప్రజలంతా క్షేమంగా ఉండాలి - సర్పంచ్ రమేష్

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 31:**

అలంపూర్ నియోజకవర్గం మానవపాడు మండలం పల్లెపాడు గ్రామ ప్రజలందరూ కొత్త సంవత్సరంలో ఆరోగ్యం, శాంతి,సుఖసంతోషాలతో క్షేమంగా ఉండాలని అంతేకాకుండా గ్రామ అభివ ృద్ధికి అందరూ సహకరించాలని హ ృదయపూర్వకంగా కోరుకుంటున్నాను.
మీ గ్రామ సర్పంచ్ మాల రమేష్.



# విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలి

## సర్పంచ్ శిరీష రాజశేఖరరెడ్డి





**గద్వాల డిసెంబర్ 31(ప్రజా జ్యోతి డివిజన్):**
గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం పెద్దపల్లి గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాల,అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలల్లో ఉన్న మౌలిక వసతులను పరిశీలించారు.పాఠశాలలో భోజనశాల ఏర్పాటు, నేలపై బండలు వేయడం,ఇతర మౌలిక సదుపాయాల మరమ్మత్తులు చేపట్టాలని విద్యార్థులు సర్పంచ్ ద ృష్టికి తీసుకురావడంతో,ఈ సమస్యలను త్వరితగతిన పరిష్కరించి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తామని ఆమె హామీ ఇచ్చారు.అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి,విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించారు.ఈ సందర్భంగా సర్పంచ్ శిరీష మాట్లాడుతూ,మధ్యాహ్న భోజన పథకం కింద విద్యార్థులకు పోషకాహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలని వంట సిబ్బంది,ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మి నర్సింహులు,ప్రధానోపాధ్యాయురాలు జయలక్ష్మి,అంగన్‌వాడీ టీచర్ ప్రశాంతి,వార్డు సభ్యులు ఉప్పరి శివ,సవారీ,వెంకటేష్,గ్రామస్థులు అశోక్,కురువ నర్సింహులు,హంపయ్య, ప్రభాకర్, ప్రశాంత్, ఉల్వ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



**నాగర్ కర్నూల్ : డిసెంబర్ 31 ప్రజా జ్యోతి**
నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆంగ్ల నూతన సంవత్సరశుభాకాంక్షలు తెలిపారు.నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలు అన్ని రంగాల్లో మరింత పురోగతి సాధించా లని,విద్య,వ్యవ సాయం,పరిశ్రమలు, ఉపాధి,ఆరోగ్యం,సామాజిక అభివ ృద్ధి రంగాల్లో జిల్లా ముందంజలో నిలవాలని,ప్రజలందరూ సుఖసంతో షాలతో,శాంతియుత వాతావరణంలో జీవించాలని,2026 సంవత్సరం జిల్లా అభివ ృద్ధికి కీలకమైన సంవత్సరంగా మారాలని ఆశాభావంవ్యక్తం చేశారు.కొత్త ఆలోచనలు,సరికొత్త ఆశలు, కొత్త నిర?యాలు,కొత్త ఆశయాలతో జిల్లా ప్రజలు ముందుకుసాగాలని,ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఆధారిత జీవన విధానం అలవరచు కోవాలని,నూతన సంవత్సర వేడుకలు ప్రభుత్వ నిబం ధనలు,మార్గదర్శకాలకుఅనుగుణంగా సంయమనంతో జరుపుకోవాలని, ప్రజా ప్రతినిధులు,అధికారులు,జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.

# పోలీస్ వార్షిక నివేదికను వెల్లడించిన ఎస్పీ సంగ్రామ్ సింగ్





**నాగర్ కర్నూల్ : డిసెంబర్ 31 ప్రజా జ్యోతి**
నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ వార్షిక నివేదిక 2025 ను జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ బుధవారం ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలోవెల్లడించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో 2024 సంవత్సరంతో పోలిస్తే 2025 సంవత్సరంలో స్వల్పంగా నేరాలు పెరిగాయనిఇందులో ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు 5%, తీవ్రమైన నేరాలు 2%, దొంగతనాలు 26% తగ్గాయని ఈ ఏడాది జిల్లాలో మొత్తం 4,138 క్రిమినల్ కేసులు నమోదయ్యాయని,మహిళల భద్రత కోసం జిల్లా షీ టీమ్ పనిచేస్తుందని వీటి ద్వారా ఇప్పటివరకు 138 కేసులు రాగా వాటిలో 101 కౌన్సిలింగ్ ఇచ్చి మిగతా 37 కేసు నమోదు చేసి పరిష్కరించామని,ఆపరేషన్ ముస్కాన్ మరియు ఆపరేషన్ స్మైల్ ప్రోగ్రాం ద్వారా జిల్లాలో 60 మంది బాలురు,3 బాలికలను సురక్షితంగా వారి తల్లిదండ్రులకు అప్పగించామని అన్నారు. జిల్లాలో ఈ సంవత్సరం రోడ్డు ప్రమాదాల సంఖ్య భారీగా పెరిగిందని వాటి నివారణకు అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో బ్లాక్ స్పాట్స్ గుర్తించి సూచికలు ఏర్పాటు చేసామని,202 సంవత్సరంలో ప్రజలు పోగొట్టుకున్న 1,874 మొబైల్స్ ఫోన్లలో %జజు×=% పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేసిన బాధితుల ఫోన్లను ట్రేస్ చేసి 796 ఫోన్ లను రికవరీ చేసి జిల్లా ఎస్పీ పోలీస్ కార్యాలయంలో బాధితులకు అందించడం జరిగిందని,టాస్క్ ఫోర్స్ టీం ద్వారా జిల్లాలో గంజాయి అక్రమ రవాణాలను నిరోధిస్తూ ఈ సంవత్సరం 9 గంజాయి కేసులు నమోదు చేసి 1.901 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని32 మందిని అరెస్టు చేయడం జరిగిందని ఇసుక అక్రమ రవాణాను పటిష్టంగా నిర్మూలిస్తూ ప్రభుత్వ ఇసుక పాలసీని అమలు చేస్తూ ఈ సంవత్సరం అక్రమంగా ఇసుక తరలించిన 240 మందిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేసి 148 వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందిని,ఈ సంవత్సరం 97,650 మోటార్ ట్రాన్స్పోర్ట్ చట్టం ఉల్లంఘన చాలానాలు నమోదు చేసి 3,55,27,430 రూ.జరిమానాలు విధించడం జరిగిందని,జిల్లావ్యాప్తంగా గత సంవత్సరం 145 దొంగతనాలకేసులు నమోదుకాగా ఈ సంవత్సరం కేవలం 129 కేసులు నమోదు అయ్యాయని ఇందులో 98 కేసులను ఛేదించి 78 లక్షలరూపాయల సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.గతేడాది వరకు 1769 జిల్లాలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సంవత్సరం 849 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉన్న కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉంచామని,జిల్లాలో ఈ సంవత్సరం పండుగల బందోబస్తు,పెద్ద జాతరులైన దక్షిణ భారత అమర్నాథ్ యాత్రగా పిలువబడే సలేశ్వరం, సింగోటం,సిరిసనగండ్ల జాతరల బందోబస్తును పటిష్టంగా నిర్వహించామని,ప్రజాప్రతినిధుల ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రతిష్ట భద్రత ఏర్పాటునిర్వహించామని తెలిపారు.అదేవిదంగా జిల్లాలో జరిగిన అతిపెద్ద ప్రమాదం %ూాదీజ% టన్నెల్ లో మరణించిన 8 మంది మృతదేహాలు వెలికితీతలో జిల్లా పోలీస్ శాఖ నిర్వీర్యయంగా పని చేసిందని తెలిపారు.అనంతరం పదవీ విరమణ పొందిన ఏ.ఎస్.ఐ సయ్యద్ అలీ దంపతులను షాలువా, పూల మాలలతో సన్మానించారు.కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు డిఎస్పీలు వెంకట్ రెడ్డి,శ్రీనివాస్, శ్రీనివాస్,సిఐలు అశోక్ రెడ్డి,మహేష్,కనకయ్య నాగార్జున,ఉపేందర్ రావ్,ఆర్ఐలు రామారావు, జగన్,జిల్లాలోని ఎస్ఐలు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# నారాయణపేటలో మంత్రి వాకిటి శ్రీహరికి పుస్తక బహుకరణ



**మద్దూర్ మండల ప్రతినిది ప్రజాజ్యోతి డిసెంబర్31:**
నారాయణపేటలో మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి గారికి 'ప్రక ృతి నియమాలు'అనే ఆధ్యాత్మిక పుస్తకాన్ని నాగేష్ గౌడ్ మెడికల్ కాలేజ్ డేటా ఎంట్రీ ఆపరేటర్ బహుకరించారు.ఈ పుస్తకం కర్మ,విధి,స్వేచ్ఛా సంకల్పం,విముక్తి అంశాలపై వివరిస్తూ,వేద గ్రంథాల ఆధారంగా రూపొందించబడింది.ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి పుస్తకంలోని ఆధ్యాత్మిక భావనలను ప్రశంసిస్తూ,ఇటువంటి గ్రంథాలు సమాజానికి ఆధ్యాత్మిక దిశానిర్దేశం చేస్తాయని అన్నారు.

# ఉపకార వేతనాల దరఖాస్తులకు గడువు మార్చి 31 వరకు పొడిగింపు

**- ఎస్సి, ఎస్టి, బీసీ, మైనారిటీ విద్యార్థులు ఈ-పాస్ ద్వారా ఫ్రెష్ రెన్యూవల్ దరఖాస్తులు చేసుకోవాలి**

మహబూబ్‌నగర్ డిసెంబర్ 31 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ జిల్లాలో 2025%-%26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఉపకార వేతనాల దరఖాస్తుల గడువును ప్రభుత్వం పొడిగించింది. ఇప్పటివరకు నిర్ణయించిన గడువును మార్చి 31, 2026 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ అయినట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు తెలిపారు. వివిధ కళాశాలల్లో వివిధ కోర్సులు అభ్యసిస్తున్న ఎస్సి, ఎస్టి, బీసీ, మైనారిటీ విద్యార్థులు ‌ ఫ్రెష్ మరియు రెన్యూవల్ కేటగిరీల్లో ‌ ఉపకార వేతనాలు పొందేందుకు ఈ-పాస్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు telanganaepass.cgg.gov.in లో అవసరమైన వివరాలు నమోదు చేసి ఆన్లైన్ రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ మరియు ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపాల్స్ తమ విద్యార్థులకు ఈ సమాచారం చేరవేయడంతో పాటు, వారు ఈ-పాస్ వెబ్‌సైట్‌లో ఉపకార వేతనాల కోసం తప్పనిసరిగా దరఖాస్తు చేసేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు.

# ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల కోసం 100% సబ్సిడీతో ఆర్థిక పునరావాస పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

**- జిల్లాకు మూడు యూనిట్లు కేటాయింపు**

**- ఒక్కొక్కరికి రూ.75,000 సబ్సిడీ ప్రయోజనం**

మహబూబ్‌నగర్ డిసెంబర్ 31 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ జిల్లాలోని ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల కోసం 100 శాతం సబ్సిడీతో ఆర్థిక పునరావాస పథకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ అధికారి జరీనా బేగం తెలిపారు. ఈ పథకం కింద జిల్లాకు మూడు యూనిట్లు కేటాయించగా, ప్రతి అర్హుడికి రూ.75,000 చొప్పున మొత్తం రూ.75,000లను పూర్తిస్థాయి సబ్సిడీగా మంజూరు చేయనున్నట్టు వెల్లడించారు. దరఖాస్తు చేసుకునే ట్రాన్స్‌జెండర్ అభ్యర్థులకు జిల్లా మేజిస్ట్రేట్ జారీ చేసిన గుర్తింపు కార్డు తప్పనిసరిగా ఉండాలని ఆమె తెలిపారు. అభ్యర్థుల వయస్సు 18 నుంచి 55 ఏళ్ల మధ్య ఉండాలి. వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలు మించకూడదని స్పష్టం చేశారు. నమూనా దరఖాస్తులు మరియు అర్హత ప్రమాణాలు జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని, పూర్తి చేసిన దరఖాస్తులను 2026 జనవరి 9 లోపు జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమాధికారిణి కార్యాలయం, కలెక్టరేట్, మహబూబ్‌నగర్‌లో సమర్పించాలని ఆమె ఈ ప్రకటనలో సూచించారు.

# వార్డెన్ భవాని పై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలి

**-జై శంకర భూపాలపల్లి జిల్లాలోఎస్సీ బాలికల గురుకులంలో విద్యార్థిని విచక్షణరహితంగా కొట్టిన వార్డెన్ భవాని సస్పెండ్ చేయాలి**

**-విద్యార్థులకు పూర్తి రక్షణ కల్పించాలని చైతన్య మహిళా సంఘం డిమాండ్ చేస్తుంది**

**గద్వాల (ప్రజా జ్యోతి) డిసెంబర్ 31:**

భూపాలపల్లి ఎస్సీ బాలికల గురుకుల విద్యాలయంలో వార్డెన్ భవాని బాలికను కర్రతో చేతులతో విపరీతంగా కొట్టడమే కాకుండా బూతులు కూడా తిట్టినట్లు సోషల్ మీడియాలో వచ్చిన వీడియోలో కనిపిస్తుంది. ఆ అమ్మాయి ఎంత బ్రతిమిలాడినా కూడా వినిపించుకోకుండా మూర?ంగా మిగతా విద్యార్థులు చూస్తుండగానే తన రూములో తలుపులు బంధించి కొట్టిన వీడియో చూస్తుంటే మనం నాగరికత సమాజంలో ఉన్నామా లేక ఆటవిక సమాజంలో ఉన్నామా అనే సందేహం కలుగుతుంది.పిల్లల మీద తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుని మంచిగా చదివి,వాళ్ళ కాళ్ళ మీద వాళ్ళు నిలబడాలని కోరికతో ప్రభుత్వ హాస్టల్లో చేరిస్తే అక్కడ వారి పిల్లలను హాస్టల్ వార్డెన్ క్రమశిక్షణ పేరుతో వారిని గోడ్డును బాదినట్లు కొట్టడం చూసిన తల్లిదండ్రులు తట్టుకుని ఇక నుండి గురుకులాల్లో చదివించుటకు సుముఖత చూపించలేక పోతారు.ఇప్పటికే అమ్మాయిలు అక్షరాస్యత శాతంలో వెనుకబడి ఉన్నారు మరి ఇలాంటి సంఘటనలు జరిగితే ఇంకా అమ్మాయిలలో అక్షరాస్యత శాతం తగ్గే అవకాశం ఉంటుంది. కాబట్టి గురుకులాలు చదువులకు నిలయంగా ఉండాలి కానీ క్రమశిక్షణ పేరుతో బంధికానాలను చేస్తున్న ప్రభుత్వ విధానాలలో మార్పులు రావాలి ప్రభుత్వ పాఠశాలలో వేలకు వేలు ఫీజులు కట్టలేక విద్యార్థులు చదువుకోవడానికి ప్రభుత్వ గురుకులాల్లో చదివి తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని కోరికతో చదువుకోవడానికి వచ్చే అమ్మాయిల మీద ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్న వార్డెన్లు ను ఏరి పారేయాలి.ఉచిత నిర్బంధ విద్య హక్కు చట్టం 2009 ప్రకారం బాలబాలికలకు ఎన్నో హక్కులు కల్పించింది బాలికను విచక్షణారహితంగా కొట్టిన వార్డెన్ భవానిపై చట్టపరమైన చర్యలు తీసుకోనీ సస్పెండ్ చేయాలి మరియు ఆ బాలికకు పూర్తి రక్షణ కల్పించి విద్యను కొనసాగించేటట్లు చూడాలి గురుకుల విద్యను పేదలకు దూరం చేయకుండా వాళ్ల భవిష్యత్తుకు భరోసానిచ్చే గురుకుల విద్యాసంస్థలను కాపాడవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో చైతన్య మహిళా సంఘంజ్యోతి రాష్ట్ర కన్వీనర్, శ్రీదేవి రాష్ట్ర కో కన్వీనర్,రాధా రాష్ట్ర కోకన్వీనర్.

# మంత్రి వాకిటి శ్రీహరి చేతుల మీదుగా శ్రీరామ్‌కు ఘన సన్మానం

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి):**

గ్రామీణ ప్రాంతంలో జన్మించి, కఠిన సాధనతో జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించిన యువ క్రీడాకారుడు శ్రీరామ్ ఈరోజు రాష్ట్ర యువతకు స్ఫూర్తిగా నిలిచారు. ఉట్కూర్ మండలం లక్ష్మీపల్లి గ్రామానికి చెందిన శ్రీరామ్, చదువుతో పాటు క్రీడలను సమన్వయం చేస్తూ బాక్సింగ్‌లో అసాధారణ ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయిలో విజేతగా నిలవడం గర్వకారణం పాఠశాల స్థాయి నుంచే బాక్సింగ్‌పై ఆసక్తి పెంచుకున్న శ్రీరామ్, జిల్లా స్థాయి మరియు రాష్ట్ర స్థాయి పోటీల్లో వరుస విజయాలు సాధిస్తూ ముందుకు సాగారు. ఈ క్రమంలో డిసెంబర్ 26 నుంచి 28 వరకు నిర్వహించిన జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీల్లో పాల్గొని బంగారు పతకం సాధించి రాష్ట్రానికి గౌరవం తీసుకొచ్చారు. క్రమశిక్షణ, అంకితభావం, నిరంతర సాధన ఉంటే ఏ లక్ష్యమైనా సాధ్యమేనని తన విజయంతో నిరూపించారు.

ఈ ఘనత సాధించిన శ్రీరామ్‌ను అభినందించిన తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ మంత్రివర్యులు శ్రీ వాకిటి శ్రీహరి గారు, ఈరోజు ప్రత్యేకంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువా కప్పి మాట్లాడుతూ, "గ్రామీణ యువతలో అపారమైన క్రీడా ప్రతిభ ఉంది. సరైన మార్గదర్శకత్వం, తగిన ప్రోత్సాహం లభిస్తే జాతీయ స్థాయిలోనే కాదు, అంతర్జాతీయ స్థాయిలోనూ మన యువత సత్తా చాటగలరు" అని మంత్రి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో శ్రీరామ్‌కు శిక్షణ అందించిన కోచ్ నానక్ రామ్ ను అదేవిధంగా సిల్వర్ మెడల్స్ సాధించిన స్వాతి,సంతోష్, విజయ్



అభినందించడంతో పాటు, డి వై ఎస్ ఓ వెంకటేష్ శెట్టి,పీడీ సాయినాథ్, వాలీబాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జగదీష్ గౌడ్, పురుషోత్తం, జిల్లా నాయకులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొని శ్రీరామ్ విజయాన్ని అభినందించారు.శ్రీరామ్ సాధించిన ఈ విజయం గ్రామీణ యువతకు ఒక బలమైన సందేశం ı పరిస్థితులు కాదు, పట్టుదలే మన భవిష్యత్తును నిర్ణయిస్తుంది. లక్ష్యంపై నమ్మకం ఉంచి, కష్టాన్ని భయపడకుండా ముందుకు సాగితే జాతీయ స్థాయి విజయాలు కూడా సాధ్యమేనని ఆయన ప్రయాణం స్పష్టంగా చెబుతోంది.

# కటిక కేశవులు కుటుంబానికి 70,000 వేలు ఆర్థిక సహాయం

**సివిల్ జడ్జిల సమక్షంలో అందజేసిన సర్పంచ్ కేతూరి ధర్మతేజ**



**కొల్లాపూర్ డిసెంబర్ 31 ప్రజా జ్యోతి**

పెంట్లవెల్లి మండలం కొండూరు గ్రామంలో కటిక కేశవులు కుటుంబానికి ఆర్థిక సహాయం సర్పంచ్ కేతూరి ధర్మతేజ వారి స్నేహితులు కలిసి కొల్లాపూర్ సివిల్ కోర్టు జడ్జిల సమక్షంలో 70 వేల రూపాయలు కటిక కేశవుల కుటుంబానికి అందజేశారు.అనంతరం గ్రామంలో శిదిలావస్థలో ఉన్న నివాసనికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో గ్రామ సర్పంచ్ కేతూరి ధర్మ తేజ వారి స్నేహితులు కలసి కటిక కేశవులు కుటుంబానికి తమ వంతుగా 70,000 వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం నేడు కొండూరు గ్రామానికి వచ్చిన కొల్లాపూర్ కోర్టు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దమ్ము ఉపనిషధ్విని రెండవ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శరణ్య బాధితుల కుటుంబ నివాస గృహానికి వెళ్లి వారి స్థితిగతులను పరిశీలించారు.తదుపరి కుటుంబ సభ్యులకు 70,000.వేల రూపాయలను కొల్లాపూర్ సివిల్ కోర్ట్ జడ్జి సమక్షంలో అందజేశారు సొసైటీలో ప్రతి ఒక్కరూ ప్రజా ప్రతినిధులతో పాటు కామన్ మ్యాన్లు ఆలోచనలు చేసి బడుగు బలహీన వర్గాలను ఆదుకునే ఆలోచన తట్టడము గొప్ప విశేషమని జడ్జి మాట్లాడారు వారు చేసిన ఆర్థిక సహాయానికి అభినందనలు తెలిపారు నియోజకవర్గంలో ఏ గ్రామంలో అయినా ఎలాంటి సమస్య వున్నా ప్రజలను ఆ గ్రామ యువకులు ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి పరిష్కారమయ్యేలా కృషిచేయాలనీ మానవత్వంతో కుటుంబాలను ఆదుకోవాలని వివరించారు దయనియమైన స్థితిలో కుటుంబానికి సహాయమందించడం హర్షించదగ్గ పరిణామమని తెలియజేశారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మండల సీనియర్ నాయకులు నల్లబోతుల గోపాల్ సర్పంచ్ కేతూరి ధర్మతేజ మరియు సహాయ మందించిన స్నేహితులు సాక్షి టీవీ రిపోర్టర్ టి డబ్ల్యూజె( ఐ జే యు) కొల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు మాలే రాజేందర్ గౌడ్,220 కె.వి.ఎస్.ఎస్ మిషన్ భగీరథ ఎల్లూరు ఇంచార్జ్ పెబ్బేటి గిరి బాబు, యు.టీ.ఎఫ్.(ఎఫ్. డబ్ల్యూ. ఎఫ్.)కొల్లాపూర్ మండల కన్వీనర్ ఉపాధ్యాయులు వడ్డెమాన్ క్రాంతి కుమర్.టీ. ఏ.ఎస్.కె. ట్రైనర్ తోషకాని వెంకటేష్,గ్రామ నాయకులు పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగుల వివాహాలకు రూ.1 లక్ష ప్రోత్సాహక బహుమతి

**కొత్త ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**

**- దివ్యాంగుడు-సకలాంగి జంటలకే కాకుండా**
**- దివ్యాంగుడు దివ్యాంగురాలి వివాహాలకూ వర్తింపు**
**ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానం**

**మహబూబ్‌నగర్ డిసెంబర్ 31 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

దివ్యాంగులు సకలాంగులతో వివాహం చేసుకున్న సందర్భంలో మంజూరు చేస్తున్న రూ.1,00,000 వివాహ ప్రోత్సాహక బహుమతిని, దివ్యాంగులు %-%దివ్యాంగులను వివాహం చేసుకున్న జంటలకు కూడా వర్తించేలా తెలంగాణ ప్రభుత్వం నూతన ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు అర్హులైన దివ్యాంగ దంపతులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ అధికారి జరీనా బేగం తెలిపారు. 2025 మే 19 తరువాత వివాహం చేసుకున్న దివ్యాంగ%-%సకలాంగి దంపతులు, అలాగే దివ్యాంగ%-%దివ్యాంగ దంపతులు %ఝఝ.వజూఖుంర్.వశ్రీఖఅస్త్రుఖఝ.స్త్రశీజ.ఱఅ% వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం దరఖాస్తు పత్రాలను సంబంధిత సమగ్ర శిశు అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. అర్హత గల దంపతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ ప్రోత్సాహక బహుమతి పొందాలని ఆమె ఈ ప్రకటనలో కోరారు.

# చౌట చెరువు తూముకు ప్రత్యేక పూజలు

**సర్పంచ్ మరిపాకుల చిట్టెమ్మ**



**కొల్లాపూర్ డిసెంబర్ 31 ప్రజా జ్యోతి**

పెంట్లవెల్లి మండలం కేంద్రంలో ఉన్న చౌట చెరువు కింద ఉన్న వ్యవసాయ భూములు సాగుకు నీళ్లు వదిలే తుముకు బుధవారం రోజు ప్రత్యేక పూజలు చేసి చెరువు నీళ్లలో పువ్వులు చల్లిన పెంట్లవెల్లి గ్రామ సర్పంచ్ మరిపాకుల చిట్టెమ్మ.రైతులను ఉద్దేశించి మాట్లాడుతు భూములలో సిరుల పంటలు పండాలి చెరువు కట్ట ఆయకట్టు రైతులతో కలిసి చెరువు కట్ట పరిసరాలను సర్పంచ్ పరిశీలించి రైతులందరు సాగు చేసుకోవాలని మాట్లాడారు వరి తుక్కలను నాట్లను వేసుకొని మీ పంటలను ప్రకృతి భగవంతుడు సల్లగా చూసి పంటలు పండి లాభలు ఎక్కువ రావాలని సర్పంచ్ మరిపాకుల చిట్టెమ్మ మాట్లాడారు కార్యక్రమంలో. పెంట్లవెల్లి బిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోవు రాజు, ఇరిగేషన్ అధికారి అశోక్ వార్డు మెంబెర్స్ యాగోస్, కురుమూర్తి, సురేష్, బత్తిని రాజు, శేషి, బీజేపీ నాయకులు భరత్ చంద్ర, బిఆర్ఎస్.టౌన్ అధ్యక్షులు మల్లికార్జున్, రాజు, రైతులు వెంకటయ్య గౌడ్, బలిజ మల్లయ్య, కోట్ల నాగశేషి, కంసాలి రాజు, చెన్నంపల్లి కృష్ణయ్య, తదితరులు పాలుగోన్నారు.

# బావిలో పడి ఆశా వర్కర్ కొమ్ము పార్వతి మృతి

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్

ప్రమాదవశాత్తు బావిలో పడి మహిళా మృతి చెందిన సంఘటన గోవర్ధనగిరి లో చోటు చేసుకుంది గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన ఆశా కార్యకర్త కొమ్మ పార్వతమ్మ వయసు 40 బుధవారం రోజు గ్రామ సమీపంలో ఉన్న వ్యవసాయ బావిలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందడం జరిగింది గత 3 రోజుల నుండి కనిపించకపోవడంతో భర్త కొమ్ము పరమేష్ వారి కుటుంబ సభ్యుల బంధుమిత్రుల దగ్గర ఉందో అని ఆరా తీశారు ఎక్కడ లేకపోవడంతో రెండు రోజుల క్రితం వీపనగండ్ల పోలీస్ స్టేషన్లో భార్య కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు మృతురాలికి ఇద్దరు కుమార్తెలు కుమారుడు ఉన్నారు సంఘటన స్థలాన్ని పోలీసులు ఎస్ఐ రాణి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు



# మత్తు పదార్థాల వ్యసనంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

- అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్
- అన్ని శాఖల సమన్వయంతో కార్యాచరణ ప్రణాళిక ప్రజల్లో ప్రచారం, విద్యాసంస్థల్లో అవగాహనపై దృష్టి



**మహబూబ్‌నగర్ డిసెంబర్ 31 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
జిల్లాలో మత్తు పదార్థాల వ్యసనాన్ని అరికట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో పోలీసు, విద్య, ఎక్సైజ్, మహిళా%-%శిశు సంక్షేమ, డ్రగ్ కంట్రోల్, వైద్య%-%ఆరోగ్య, వ్యవసాయ తదితర శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో మత్తు పదార్థాల దుర్వినియోగాన్ని నియంత్రించేందుకు శాఖల వారీగా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ శాఖ అధికారులు ఈ ఏడాది ఇప్పటివరకు 1.1 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అక్రమ రవాణా నిరోధానికి వాహనాల తనిఖీలు, నిరంతర పర్యవేక్షణ కొనసాగుతున్నట్లు వివరించారు. విద్యా శాఖ అధికారులతో మాట్లాడిన అదనపు కలెక్టర్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, ఇంజినీరింగ్ కళాశాలలు, ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమాలు మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ఆర్టీసీ బస్సులు మరియు ప్రభుత్వ వాహనాలపై నినాదాల స్టిక్కర్లు, ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, రద్దీ ప్రదేశాల్లో పోస్టర్లు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. సినిమా థియేటర్లలో అవగాహన ప్రకటన రీల్స్ ప్రదర్శించాలని పోలీసు శాఖను సూచించారు. గోడపత్రాలు, పాంప్లెట్ల పంపిణీ ద్వారా జిల్లావ్యాప్తంగా ప్రచారం చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎన్.బి. రత్నం, ఎక్సైజ్ ఏఈఎస్ నర్సింహరెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి కౌసర్ జహాన్, వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్ మరియు శాఖల అధికారులు పాల్గొన్నారు.



# సాలార్ నగర్ భూ ఆధార్ సర్వే పైలట్ ప్రాజెక్టును వేగవంతంగా పూర్తిచేయాలి

: అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశాలు

**మహబూబ్‌నగర్ డిసెంబర్ 31 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం సాలార్ నగర్ గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన 'భూ ఆధార్' సర్వే పైలట్ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామంలో ప్రతి భూ యజమానికి సంబంధించిన భూమి వివరాలను స్పష్టమైన సరిహద్దులతో పాటు ఖచ్చితమైన అక్షాంశాలు, రేఖాంశాలతో నమోదు చేయడం ఈ ప్రాజెక్టు లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బుధవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సమీక్ష సమావేశం నిర్వహించారు. భూ సర్వే పనుల పురోగతిని పరిశీలించిన ఆయన, సర్వే పనులను వేగవంతం చేయాలని, అమలు సమయంలో ఎదురయ్యే సమస్యలు లేదా అభ్యంతరాలను తక్షణమే పరిష్కరించాలన్నారు. భూ ఆధార్ సర్వే ప్రాజెక్టు ప్రయోజనాలు ప్రజలకు



స్పష్టంగా తెలియజేస్తూ, ఫీల్డ్ స్థాయిలో సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ ఈ. నవీన్, అసిస్టెంట్ డైరెక్టర్ ల్యాండ్ సర్వే అశోక్, తహసీల్దార్లు, సర్వేయర్లు మరియు రెవెన్యూ విభాగానికి చెందిన ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ భవనం పూర్తి కాకుండానే మున్సిపల్ ఎన్నికలకు సిద్ధమైన మంత్రి జూపల్లి కృష్ణారావు



బీజేపీ నియోజకవర్గం ఇంచార్జ్ ఎల్లేని సుధాకర్ రావు

**కొల్లాపూర్ డిసెంబర్ 31 ప్రజా జ్యోతి**
మున్సిపాలిటీ భవన నిర్మాణం కొరకు 2017 సంవత్సరంలో 175 లక్షల అంచనా తో కొల్లాపూర్ లో మున్సిపల్ భవన నిర్మాణ పనులకు భూమి పూజ ప్రారంభమై నేటికీ ఎనిమిది సంవత్సరాలు పూర్తి కావస్తున్నా ఇంకా నిర్మాణానికి నోచుకోలేదు ప్రస్తుతం ఉన్నటువంటి భవనం అరకొర వసతులతో సరిపోక లైబ్రరీ భవనాన్ని కూడా మున్సిపాలిటీ అధికారులు ఉపయోగించుకున్న వైనం. గతంలో జైళ్ళ శాఖ ఆధీనంలో ఉన్నటువంటి స్థలం లో మున్సిపల్ భవన నిర్మాణం కోసం భూమి పూజ చేసి కొంత పనులు చేసాక జైళ్ల శాఖ అధికారులు పనులను నిలుపుదల చేయడం జైళ్ల శాఖ అనుమతి లేకుండా అవగాహన రాహిత్యం తో పనులు ప్రారంభించడంతో జైల శాఖ ఉన్నతాధికారులు పనులు నిలుపుదల చేశారు ఈమధ్య నే జైళ్ళ శాఖ నుంచి మున్సిపల్ శాఖకు ఆ స్థలాన్ని కేటాయించడం గతంలో జరిగినటువంటి నిర్మాణం వలన లక్షలాది రూపాయల నిధులు దుర్వినియోగం అయ్యాయి అని రాష్ట్ర ప్రభుత్వంపై ఏలేని సుధాకర్ రావు ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికలు రానున్నాడంతో కొల్లాపూర్ ప్రజలను మళ్లీ మోసం చేసి మాయమాటలు చెప్పి ప్రజలను మభ్య పెట్టడానికి వస్తున్న మంత్రి మున్సిపల్ భవనం పరిస్థితి సామెత మాదిరిగా ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే ఉన్నట్లు ప్రజా పాలన ప్రభుత్వ పాలకవర్గం చేస్తుంది.



## వెల్లటూర్ గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన గ్రామ సర్పంచ్ బెక్కెం సుజాతమ్మ, ప్రతాప్ రెడ్డి



**చిన్నంబావి, డిసెంబర్ 31(ప్రజాజ్యోతి)**
చిన్నంబావి మండల పరిధిలోని వెల్లటూర్ గ్రామ ప్రజలకు గ్రామ సర్పంచ్ బెక్కెం సుజాతమ్మ, ప్రతాప్ రెడ్డి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2026వ సంవత్సరంలో గ్రామానికి మరింత అభివృద్ధి తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో జీవించాలని,యువతకు మంచి భవిష్యత్తు కలగాలని, రైతులకు సమృద్ధిగా పంటలు పండాలని మనస్ఫూర్తిగా కోరారు. అలాగే వెల్లటూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామ ప్రజలందరి సహకారం నిరంతరం కొనసాగాలని విజ్ఞప్తి చేశారు. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం, శాంతి, సమృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షిస్తూ గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుకు మూడు రోజుల జైలు శిక్ష

- వన్‌టౌన్ పోలీసుల కఠిన చర్యలు
- మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి రూ.3,000 జరిమానా
- భవిష్యత్తులో కూడా ప్రత్యేక నిఘా



**మహబూబ్‌నగర్ డిసెంబర్ 31 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
మహబూబ్‌నగర్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన వాహనాల తనిఖీల సందర్భంగా మద్యం సేవించి వాహనం నడుపుతున్న వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నిందితుడిని బుధవారం కోర్టులో హాజరుపరచగా, కేసును విచారించిన సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఆర్. శశిధర్ మూడురోజుల జైలు శిక్షతో పాటు రూ.3,000 జరిమానా విధించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తీవ్రమైన నేరమని, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని అమాయకుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య హెచ్చరించారు. ప్రజల ప్రాణ భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం అని, డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ఎలాంటి సడలింపు ఉండదని స్పష్టం చేశారు. వాహనదారులు చట్టాన్ని గౌరవిస్తూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని ఆయన సూచించారు. భవిష్యత్తులో కూడా డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, వాహన తనిఖీలు మరింత కఠినంగా నిర్వహించనున్నట్లు వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

## 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం

**కొల్లాపూర్ డిసెంబరు 31 ప్రజా జ్యోతి**
మునిసిపల్ పట్టణ పరిధిలో ఉన్న ఆర్ డి ఓ ఆఫీస్ కార్యాలయంలో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఆర్డీవో కి బీసీ హక్కుల రిజర్వేషన్లపై మెమోరండం ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పెబ్బేటి విజయుడు మాట్లాడుతూ బీసీలకు రావలసినటువంటి 42 శాతం రిజర్వేషన్ వచ్చే జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో చట్టబద్ధత ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలి ఇటు రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసిన కేంద్ర ప్రభుత్వం ఇవ్వటం లేదు భవిష్యత్తులో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకుంటే అన్ని బీసీ సంఘాలు కలిసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మీద పెద్ద ఎత్తున ఉద్యమ చేపట్టవలసిన వస్తది. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరు ఇందిరమ్మ మహిళా సంఘం నాయకురాలు మామిడి చెట్ల వెంకటస్వామి బీసీ నాయకులు తుమ్మల శివుడు సిపిఐ కొల్లాపూర్ మండల కార్యదర్శి బీసీ సంఘం నాయకులు కే ధర్మరాజు బీసీ సంఘం యువ నాయకులు సంఘం బాలస్వామి సంఘముని రాములు జంగిటి నిరంజన్ కొండా సురేష్ పెబ్బేటి ఎల్లయ్య సరోజ మా పి శివలింగం ఆర్య శివ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలు చట్టాల పట్ల అవగాహనతో మెలగాలి





జూనియర్ సివిల్ జడ్జి

**కొల్లాపూర్ డిసెంబర్ 31 ప్రజా జ్యోతి**

పెంట్లవెల్లి మండలం కొండూరు గ్రామంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ముఖ్య అతిథులుగా పాల్గొన్న గ్రామ సర్పంచి కేతూరి ధర్మతేజ. కొల్లాపూర్ జూనియర్ సివిల్ జడ్జిలు.ప్రజలకు చట్టాల పట్ల అవగాహన కల్పించేందుకు కొల్లాపూర్ కోర్టు ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్న. కొల్లాపూర్ కోర్టు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దమ్ము ఉపని షధ్వాని,రెండవ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఆర్,శరణ్య.హాజరై ప్రజలకు చట్టాల పట్ల అవగాహన కల్పించారు.వారు మాట్లాడుతూ ప్రజలు సమస్యల పట్ల సహనంతో ముందుకెళ్తే పోలీస్ స్టేషన్ కోర్టుల చుట్టూ తిరగాల్సిన పనిలేదని గ్రామ పరిధిలోనే సమస్యలను పరిష్కరించుకోవచ్చని ఆ దిశగా అడుగులు వేయాలని సూచించారు తల్లిదండ్రులు తమ పిల్లలకు వయస్సు లేకున్న వారిని మెప్పించేందుకు ద్విచక్ర వాహనాలను ఇప్పిస్తున్నారని దీనితో రాష్ డ్రైవింగ్ వల్ల మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అత్యధిక ప్రమాదాలకు గురవుతున్నారని,దీని మూలంగా కుటుంబాలకు శోకం మిగిలిస్తున్నారని దీనిపట్ల ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు బాధ్యతతో వ్యవహరించి జాగురతతో మెలగాలని సూచించారు వాహనాలకు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ చేయించాలని వారుపిలుపునిచ్చారు.కార్యక్రమం లో వారితోపాటు బార్ అసోసియేషన్ అధ్యక్షులు పోతుల నాగరాజు, ఏ.జి.పీ. ఫిరంగి గోవిందు,కాదలాత్ సభ్యులు మోహన్ లాల్. న్యాయవాదులు పానుగంటి బాలస్వామి,వి మధుసూదన్ రావు, మహిళా న్యాయవాది నళిని,లోకాదలాత్ సిబ్బంది పోగ హరికృష్ణ, సూపరడెంట్,కమల,న్యాయశాఖ సిబ్బంది పాండురంగయ్య, మరియు గ్రామ ఉపసర్పంచ్ రాము,వార్డు మెంబర్లు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మయూరి ఎకో పార్క్‌లో నూతన సంవత్సర ప్రత్యేక ఆకర్షణలు




**-సందర్శకుల కోసం మ్యాజిక్ షో, అడ్వెంచర్ జోన్‌లు**

**- జనవరి 1న రెండు విడతలుగా వినోదాత్మక మ్యాజిక్ షోలు**

**- పార్క్‌లో సదుపాయాలు పునరుద్ధరణ**

మహబూబ్‌నగర్ డిసెంబర్ 31 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్‌లోని మయూరి ఎకో పార్క్‌లో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సందర్శకుల కోసం ప్రత్యేక వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు. నక్షత్ర ఈవెంట్స్ ఆధ్వర్యంలో జనవరి 1, 2026న మధ్యాహ్నం 12 గంటలకు మరియు మధ్యాహ్నం 2 గంటలకు రెండు విడతలుగా వినోదాత్మక మ్యాజిక్ షోలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. సందర్శకులకు కొత్త అనుభూతిని కల్పించే విధంగా పార్క్‌లోని పలు సౌకర్యాలను పునరుద్ధరించినట్లు అధికారులు తెలిపారు. ఇందులో చిల్డ్రన్ అడ్వెంచర్ జోన్ (బోటింగ్, జిప్ సైక్లింగ్, ట్రాంపోలిన్), అడల్ట్ అడ్వెంచర్ జోన్ (జిప్ సైక్లింగ్, జిప్‌లైన్, నెట్ క్లైంబింగ్), గేమింగ్ జోన్ (ఆర్చరీ, రైఫిల్ షూట్ మొదలైనవి), వాటర్ ఫౌంటెన్స్ మరియు అడల్ట్ బోటింగ్ సదుపాయాలు ఉన్నాయి.

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పార్క్‌కు అధిక సంఖ్యలో సందర్శకులు వచ్చే అవకాశం ఉన్నందున, రుసుముతో కూడిన ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేయాలనుకునే ఆసక్తి గల వ్యాపారులు స్థానిక పార్క్ అధికారులను సంప్రదించాలని జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో రేంజ్ ఆఫీసర్ అబ్దుల్ హాయ్, పార్క్ సెక్షన్ ఆఫీసర్ వాసవి తదితరులు పాల్గొన్నారు.

# కొల్లాపూర్ పట్టణ అభివృద్ధికి మహర్దశ -మంత్రి జూపల్లి కృష్ణారావు

**రూ. 3 కోట్లతో అంబేద్కర్ కళాభవనానికి భూమిపూజ**

**మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**క్షేత్రస్థాయిలో పనుల పురోగతిపై మంత్రి సమీక్ష**

**కొల్లాపూర్ డిసెంబర్ 31 ప్రజా జ్యోతి**

పట్టణాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని పర్యాటక సాంస్కృతిక ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం ఆయన కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి అధికారులతో సమీక్ష నిర్వహించారుపట్టణంలో రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించనున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కళాభవనం (మల్టీకల్చరల్ ఆడిటోరియం)కు మంత్రి భూమిపూజ చేశారు. అలాగే రూ. 74 లక్షలతో చేపట్టనున్న ఈదమ్మ ఆలయ అభివృద్ధి పనులను ప్రారంభించారు. బండాయ గుట్ట వెంకటేశ్వర స్వామి ఆలయం (రూ. 1.30 కోట్లు) రామాలయం (రూ. 2.37 కోట్లు) అభివృద్ధి పనులను పరిశీలించి నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు మినీ స్టేడియం అభివృద్ధికి అదనంగా రూ. 2 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పనులపై మంత్రి చర్చించారు. స్టేడియంలో లాన్ ల్యాండ్ స్కేప్ కిడ్స్ ప్లే ఏరియా వాకర్స్ ట్రాక్ స్విమ్మింగ్ పూల్ వంటి ఆధునిక వసతులు కల్పించాలని సూచించారు ప్రభుత్వ పాఠశాలలు కళాశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ బాలికల ఉన్నత పాఠశాల గాంధీ పాఠశాలల్లో డిజిటల్ సైన్స్ ల్యాబ్ నిర్మాణం కోసం చర్యలు తీసుకోవాలని అన్నారు. బాలికల బాలుర కళాశాలల్లో కొత్త భవనాల నిర్మాణం అధునాతన టాయిలెట్స్ క్రీడా ప్రాంగణాలు అదనపు తరగతి గదులు అదేవిధంగా విద్యార్థినిలకు సైకిళ్లు పంపిణీ కి ఏర్పాట్లు చేయాలని చెప్పారు

చుక్కాయపల్లి చెరువు మినీ ట్యాంక్ బండ్ సుందరీకరణ పనులను పర్యవేక్షించిన మంత్రి, పట్టణంలోని ప్రధాన కూడళ్లలో (అంబేద్కర్ గాంధీ జగ్జీవన్ రాం పూలే జంక్షన్లు) సౌకర్యాలు మెరుగుపరచాలని చెప్పారు. ఏరియా ఆసుపత్రి పునర్నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం



చేయాలని అధికారులను కోరారు అలాగే మున్సిపాలిటీ పరిధిలో వీధి దీపాల కోసం రూ. 25 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు పట్టణంలో తాగునీటి కోసం ఆరు ఆర్ఓ ప్లాంట్లు ప్రధాన ప్రాంతాల్లో మొబైల్ బయో టాయిలెట్స్ యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని ఆదేశించారు

పీర్ల చావిడి నిర్మాణం ఖాదర్ పాషా దర్గాలో కిచెన్ షెడ్ ఫ్లోరింగ్ నీటి వసతి వాష్ రూమ్స్ పైకప్పు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు

అంతకుముందు రూ. 1.15 కోట్లతో కబరస్థాన్ నిర్మాణం, రూ. 1.15 కోట్లతో హిందూ శ్మశాన వాటిక నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ఇంజనీరింగ్ విభాగం ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# కృష్ణ పోలీసు స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గాయి

**కృష్ణ ఎస్సై ఎస్ ఎమ్ నవీద్**

**డిసెంబర్ 31/(ప్రజా జ్యోతి)**

లాస్ట్ ఇయర్‌తో పోలిస్తే ఈ ఏడాది ప్రమాదాలు, మరణాలు, గాయాలు సగానికి సగం తగ్గాయి అని కృష్ణ ఎస్సై ఎస్.ఎం. నవీద్ తెలిపారు.కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి 167 మరియు జాతీయ రహదారి 150 లపై గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గాయని కృష్ణ ఎస్సై తెలిపారు.ఎస్సై వివరాల ప్రకారం,

2024 సంవత్సరంలో కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం 24 రోడ్డు ప్రమాదాలు జరగగా,వాటిలో 16 మంది మృతి చెందగా, 17 మంది గాయపడినారు.

అయితే ప్రస్తుత సంవత్సరం 2025లో కేవలం 16 రోడ్డు ప్రమాదాలు మాత్రమే నమోదు కావడం జరిగింది అని అందులో 8 మంది మృతి చెందగా, 11 మంది గాయపడినారు అని అన్నారు.గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది రోడ్డు ప్రమాదాలు, మరణాలు, గాయాల సంఖ్య గణనీయంగా తగ్గడం శుభపరిణామమని కృష్ణ ఎస్సై పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు తగ్గడానికి ప్రధాన కారణాలుగా ప్రజలకు విస్తృతంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, %చీనాూ×% అధికారులతో కలిసి ప్రమాదకర ప్రాంతాల్లో సైన్ బోర్డులు ఏర్పాటు చేయడం, బారికేడ్లు ఏర్పాటు చేయడం, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం, అవసరమైన చోట్ల స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడంవంటి చర్యలు కీలకంగా దోహదపడ్డాయని తెలిపారు.భవిష్యత్తులో కూడా రోడ్డు ప్రమాదాలు మరింత తగ్గించే దిశగా పోలీస్ శాఖ నిరంతరం చర్యలు చేపడుతుందని, ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్సై కోరారు.

